# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.14.07.2025

**ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించి నేటికి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న శ్రీ ఎస్.వి.రాజశేఖర్ బాబు ఐ.పి.ఎస్.గారు**

ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజల భద్రతను బలోపేతం చేయడం, ప్రజలలో విశ్వాసాన్ని పెంపొందించడం, మరియు ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించి శాంతి భద్రతలను పరిరక్షించడమేలక్ష్యంగా చేసుకుని నేరాలను అరికట్టుట, ట్రాఫిక్, సైబర్ భద్రత మొదలైన కార్యక్రమాలలో సాంకేతికత ఆధారిత అనేక వినూత్న చర్యలు:

**ఈ సంవత్సర కాలంలో ప్రధాన విజయాలు & కార్యక్రమాలు:**

**◆ సాంకేతిక ఆధారిత పోలీసింగ్**

□ "ఇ-పహారా" ద్వారా రియల్‌టైమ్ బీట్ మానిటరింగ్ మరియు నేరాలను అరికట్టుట.

□ "అస్త్రం" AI టూల్ ఉపయోగించి ట్రాఫిక్ సమస్యలపై డేటా విశ్లేషణ మరియు రద్దీ నియంత్రించుట.

□ "క్లౌడ్ పేట్రోల్స్" ద్వారా డ్రోన్ సర్వైలెన్స్ నిర్వహణతో నేరస్తులను గుర్తించుట మరియు నేరాలను అరికట్టుట,

□ ఎక్కడా లేనివిధంగా నగరంలోని 28 పోలీస్ స్టేషన్లకు 28 డ్రోన్లు;

□ మహిళా కానిస్టేబుల్స్‌కు డ్రోన్ శిక్షణ (ఏపీ లోనే తొలిసారి)

□ వివిద భారీ బంధోబస్తులలో ఫాల్కాన్ వాహనం ద్వారా మినీ కంట్రోల్ రూమ్ ఏర్పాటు.

□ సి.సి.కెమెరాలు, డ్రోన్ కెమెరాల ద్వారా మానిటరింగ్ చేసి ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు చేసి దసరా, భవానిదీక్షలు, ప్రధాన మంత్రి గారి పర్యటన, ముఖ్యమంత్రి గారి కార్యక్రమాలు మొదలైన భారీ బంధోబస్తులను విజయవంతం చేయడం.

□ అతి తక్కువ టైమ్ లో సాంకేతకతను ఆధారంగా చేసుకుని నేరాలను ఛేదించి చోరీ సొత్తును స్వాదీనం చేసుకుని నేరస్తులను అరెస్టు చేయడం.

◆ **సైబర్ భద్రత & అవగాహన**

"Be a Cyber Citizen, Not a Cyber Crime Victim" కార్యక్రమంలో బాగంగా సైబర్ కమాండోలు, సైబర్ సోల్జర్లు నియామకం చేసి ప్రజలను సైబర్ సిటిజన్స్ గా తీర్చి దిద్దడం మరియు బ్యాంకర్స్ తో సమావేశం నిర్వహించడం ద్వారా సైబర్ నేరాలు మరియు డిజిటల్ అరెస్టు మొదలైన నేరాలను అరికట్టుట.

◆ **రోడ్డు భద్రత**

* "ట్రాఫిక్ అంబాసిడర్లు"గా 380 మంది వాలంటీర్లు ఏర్పాటు,

* హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగంపై విస్తృత అవగాహన కల్పించి రోడ్డు ప్రమాధాలను నివారణ

* రోడ్డు ప్రమాధాలు నివారించడానికి రాత్రి సమయంలో స్టాప్, వాష్ & గో కార్యక్రమం

✓ **ప్రజల కోసం ప్రత్యేక చర్యలు**

* పోలీసు కమిషనరేట్ పరిదిలోని ప్రతి గ్రామంలోను సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా 100% పర్యవేక్షణ.

* స్మార్ట్ పోలీసింగ్ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే విధంగా "సురక్షా కమిటీల ఏర్పాటు,

* అన్నీ చర్చి లలో, మసీదులలో మరియు దేవాలయాలలో సి.సి.కెమెరాలు ఏర్పాటుకు "సురక్షా డివైన్"

* రోడ్డు ప్రమాధ (హిట్ & రన్)కేసులలో బాధితులకు ఇప్పటి వరకు మొత్తం 101 మంది బాధితులకు 89.5 లక్షల రూపాయలు నష్ట పరిహారం అందజేత.

* వరదలు వచ్చిన సమయంలో నిద్రాహారాలు లేకుండా నిరంతరం బాధితులకు అండగా సేవలు అంధిచడం.

* ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా 3516 ఫిర్యాదులు రాగా 3297 ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించి మరింత చేరువ గా పోలిసింగ్.

* గంజాయి, డ్రగ్స్ రవాణాపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వారిపై కఠిన చర్యలు

* వివిద అన్లైన్ మెడికల్ సేల్స్ హెడ్స్ మరియు మెడికల్ షాప్స్ అసోసియేషన్ వారికి సూచనలు

*	సైబర్ నేరాలు మరియు రోడ్డు ప్రమాధాలపై అవగాహన కోసం యువతకు సైబర్, రోడ్ సేఫ్టీపై వీడియో కాంటెస్టులు

*	విరివిగా కార్డన్ & సెర్చ్, వాహన, లాడ్జ్ లు, ఇతర అనుమానిత ప్రదేశాలలో విస్తృత తనిఖీలు,

**✓ పోలీసు సిబ్బంది కోసం ప్రత్యేక చర్యలు**

*	మహిళా సిబ్బందికి  ఉచితంగా గర్భస్థ ముఖ ద్వారా క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ మొదలైన 10 రకాల ఆరోగ్య పరీక్షలు చేయించడం

*	పోలీసు కమిషనరేట్ ఫండ్ ను ఉపయోగించి సుమారు 4000 మంది పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి ( హోంగార్డులతో సహా) ప్రతి ఒక్కరికీ వైధ్య పరీక్షలు చేయించడం

*	ఐ.ఓ.లకు వివిధ యాక్ట్ లపై ప్రముఖ లాయర్లచే శిక్షణ ఇవ్వడం,

*	సిబ్బంది పనితీరు మెరుగుపరిచే విధంగా ఆర్.సి.కోర్సులను, సాంకేతికతను ఉపయోగించుకునే విధంగా వివిధ యాప్ లపై అవగాహన కలిపించడం జరిగింది.

ఈ నేపథ్యంలో పోలీసు కమిషనర్ గారు నేటికి సంవత్సరకాలం పూర్తి చేసుకున్న సంధర్భంగా ఎన్.టి.ఆర్.పోలీసు కమిషనరేట్ నందు విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు మర్యాధాపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసినారు.

★ ★ ★